ఇంటిముందు డోర్ నంబర్ స్పష్టంగా కన్పించాలి : కమిషనర్

తిరుపతి టౌన్ : నగరంలోని ప్రతి ఇంటి ముందు ఎన్నికల ఇంటి నంబర్, మునిసిపల్ డోర్ నంబర్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని ఎన్నికల అధికారులను తిరుపతి ఎన్నికల ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అదేశించారు. ఓటర్ల జాబితా పై నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇంటింటి సర్వే, ఓటర్ల జాబితా పై రాజకీయ పార్టీల నాయకులు ఇచ్చిన సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 21 వ తేదీకి ఇంటింటి సర్వే పూర్తి అవుతుందన్నారు. బి.ఎల్.ఓ లు, బి.ఎల్. ఏ లతో కలసి సర్వే పక్కగా చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళిశ్వర్ రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, తహశీల్దార్ వెంకటరమణ, డి.టి. జీవన్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

టిటిడి ఆధ్వర్యంలో 13 రోడ్లు అభివృద్ధి

యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయండి
వకుళమాత ఆలయానికీ మాస్టర్‌ప్లాన్
టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

టీటీడీ నిర్వహణలో ఉన్న 13 ప్రధాన రోడ్ల ఆధునీకరణ, డ్రైన్లు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, ఇతర మరమ్మతులు వంటి అభివద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని టీటీడీ ఇంజినీరింగ్ అధికారులను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థలో టీటీడీ చేపడుతున్న అభివద్ధి పనులపై భూమన కరుణాకర రెడ్డి బుధవారం మునిసిపల్ కార్యాలయంలో టీటీడీ, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులతో నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ లతో కలిసి సమీక్షించారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత నగరంలో జరుగుతున్న పనుల వివరాలను చైర్మెన్ భూమన దష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ఈ పనులకు గానూ 31 కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఇంకా చేపట్టాల్సిన అభివద్ధి పనులకు నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం వెంటనే అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. వీటికి టీటీడీ పాలక మండలి తొలి సమావేశంలో అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా వారం రోజుల్లోపే యుద్ధ ప్రాతిపదికన హైమాస్ట్ లైట్స్ వేయాలని టీటీడీ అధికారులకు భూమన సూచనలు జారీ చేసారు. ఏఐఆర్ బైపాస్ రోడ్డులో వరదనీరు నిలవకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. చెర్లోపల్లి నుంచి చిత్తూరు, నాయుడుపేట 150 అడుగుల హైవే రోడ్డును అనుసంధానం చేస్తూ వకుళామాత ఆలయం వరకు ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందుకోసం ముఖ్యంగా భూసేకరణతో పాటు టెండర్ల ప్రక్రియ, ఇతర సాంకేతిక అవరోధాలను అధిగమిచాలని సూచించారు. శ్రీనివాస కళ్యాణ మండపాలు వద్ద ఆర్చిని తొలగిస్తూ, పూర్తి స్థాయిలో ఆధునీకరించాలని, రాకపోకలకు వీలుగా రెండు పెద్ద గేట్లను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా శ్రీనివాస కల్యాణ మండపాల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఇక్కడి డ్రైన్లనూ ఆధునీకరించి, వరద నీరు పొంగకుండా చర్యలు చేపట్టాలని టీటీడీ ఇంజినీరింగ్ అధికారులను భూమన ఆదేశించారు. గోవిందరాజ స్వామి కళాశాల చుట్టూ డ్రైన్లు అస్థవ్యస్థంగా కాకుండా, డ్రైన్ వ్యవస్థను మెరుగు పరచాలన్నారు. ఇందులో భాగంగా టీటీడీ, మునిసిపల్ ఇంజినీర్లు సంయుక్తంగా పరిశీలన చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. కొత్తగా చేపట్టనున్న కేటీ రోడ్ ఆధునీకరణ పనుల విషయంలో ముందస్తుగా డెక్ లను ఏర్పాటు చేస్తామని భూమన దష్టికి టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు తీసుకొచ్చారు. దీనివల్ల వేసిన రోడ్లను, ఫుట్ పాత్ లను పదేపదే పగులగొట్టడం, గుంతలు తీయడం వంటి అవసరాలు తలెత్తకుండా ఉంటాయని టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాసం సముదాయం వద్ద ఉన్న అండర్ పాస్ ను శ్రీనివాసం సముదాయం వరకూ పొడిగించాలని, అదేవిధంగా శ్రీనివాసం సముదాయానికి దగ్గరలో శ్రీనివాససేతు వారధి ల్యాండింగ్ ఉన్న కారణంగా ప్రమాదాల నివారణ చర్యల కింద శ్రీనివాసం సముదాయం ప్రధాన గేట్ ను మార్పు చేస్తూ, మరొక కొత్త గేట్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకోసం 4.5 కోట్ల రూపాయలు మంజూరైనట్టు భూమన చెప్పారు. రామానుజం సర్కిల్ వద్ద ఇప్పుడున్న చోటే భారీ సైజుతో రామానుజం వారి మరో కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో టీటీడీ సాంకేతిక సలహాదారు రామచంద్రా రెడ్డి, సీఈ నాగేశ్వర రావు, మునిసిపల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ఏసి సునీత, డిసి చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వర స్వామిని దర్శించుకున్న టీటీడీ చైర్మన్

తిరుపతి సిటీ : టీటీడీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించాక తొలిసారి శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి బుధవారం సాయంత్రం తిరుపతి లోని శ్రీ కపిలేశ్వర స్వామి వారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. జేఈవో వీరబ్రహ్మం చైర్మన్ ను శాలువతో సత్కరించారు. సిఏవో శేషశైలేంద్ర, డెప్యూటీ ఈవో దేవేంద్ర బాబు చైర్మన్ వెంట ఉన్నారు.

కరుణాకర్‌రెడ్డిని కలిసిన మోహిత్‌రెడ్డి

కరుణాకర్‌రెడ్డితో మోహిత్‌రెడ్డి

తిరుపతి టౌన్ : టిటిడి ఛైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భూమన కరుణాకర్‌రెడ్డిని తుడా చైర్మన్‌గా నియమితులైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గౌరవపూర్వకంగా కలిసి పాదాభివందనం చేశారు. పద్మావతి పురంలోని భూమన నివాసానికి బుధవారం సాయంత్రం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విచ్చేసి భూమన కరుణాకర రెడ్డి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కరుణాకర రెడ్డి ఆశీర్వదించారు. భూమన అభినయ్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

నా బిడ్డను...మీ బిడ్డగా ఆదరించండి : చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్ : 'నా బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని.. మీ బిడ్డగా ఆదరించండి.. 2024 ఎన్నికల్లో ఎంఎల్‌ఎ అభ్యర్థిగా అఖండ మెజార్టీతో గెలిపించి అక్కున చేర్చుకోవాలని ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి ప్రజలను కోరారు. బుధవారం తిరుపతి రూరల్ పరిధిలోని సి.మల్లవరంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆదరించారని, జగనన్న సహకారంతో ప్రతి పల్లెలో అభివృద్ధి పనులకు నాంది పలికారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొక్కల భారతి, వైఎస్‌ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మొక్కల తిమ్మారెడ్డి, ఎంపిటిసి సుభాషిణి పాల్గొన్నారు.

మోహిత్‌రెడ్డిని గెలిపించాలని తల్లి ప్రచారం

తిరుపతి ఆర్డీవో కార్యాలయం వద్ద రైతుల నిరసన

ఇనాం భూములకు పరిష్కారం చూపాలి

ఎర్రమరెడ్డి పాలెం రైతుల ధర్నా

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రేణిగుంట మండలం ఎర్రమరెడ్డి పాలెం గ్రామ రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి హేమలత మాట్లాడుతూ ఎర్రమరెడ్డి పాలెం ఇనాం గ్రామమని, ఇనాందారు అయిన వారు కె.ఎస్.రామానుజం అనే వ్యక్తికి అగ్రిమెంట్ ఆఫ్ సేల్ రాయించారన్నారు. ఇది ఐదు రూపాయలు స్టాంపు పై రాసుకున్నారు. కాబట్టి ఇది చెల్లదని,తాము మొదట 1985లో ఆర్డిఓ కోర్టుకు వెళ్లగా ఆ కోర్టు రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు. 1992లో అదే వ్యక్తి కె.ఎస్. రామానుజం తిరిగి సీసీఎల్ కోర్టుకు పోయారని, అక్కడా రైతులకు అనుకూలంగానే తీర్పు వచ్చిందన్నారు. తర్వాత ఏపీఐఐ సి డెవలప్మెంట్ కార్పొరేషన్ వారికి ఈనాందారులు114.75 సెంట్లు అమ్మారని, దీనికి సంబంధించి నష్టపరిహారం కూడా అతనికి చెల్లించడం జరిగిందన్నారు. ఇనాంధారులైన వారికి హైకోర్టు 113 ఎకరాల 13 సెంట్లు భూమి కి మాత్రమే తీర్పు ఇస్తే వారు 114 . 75 సెంట్లు అమ్మడం జరిగిందన్నారు. తర్వాత 2014లో రేణిగుంట ఎమ్మార్వో ముస్తఫా ఖాన్ ఇచ్చిన పట్టాలను ఫీల్డ్ పైన పరిశీలించి ఎంక్వయిరీ చేసి సర్టిఫికెట్ ఇచ్చారన్నారు. అయితే ఆ ఎమ్మార్వో ఏదో పొరబాటు చేసారని ఆయనను సస్పెండ్ చేస్తూ ఆయన ఇచ్చిన పట్టాలు రద్దు చేయడంతో సమస్య మళ్ళీమొదటి కొచ్చింది. ఈ భూములకు సంబంధించి అభ్యంతరాను తెలియజేయాలని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారని, దీనికి సంబంధించిన అన్ని రికార్డులను, జిరాక్స్ కాపీలను జతపరచి వందమంది రైతుల ఆధ్వర్యంలో 'ఎర్రమరెడ్డిపాలెం గ్రామ రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలి' అని పేర్కొన్నారు. అనంతరం ఆర్డీవో ఎవోకు వినతిపత్రం ఇచ్చారు. రైతులు కె.మునిరామయ్య, జి.నాగరాజా, పి.సుబ్రమణ్యం, చంద్రయ్య, పి.సిద్దయ్య పాల్గొన్నారు.

ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం
నూతన వీసీగా డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. డాక్టర్ శారద జయలక్ష్మి దేవి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ప్లాంట్ పాథాలజీ విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. విశ్వ విద్యాలయంలో 18 సంవత్సరాలు విభాగాధిపతిగా, 15 సంవత్సరాలు సీనియర్ ఆచార్యులుగా, యూనివర్సిటీ లైబ్రేరియన్ గా, వ్యవసాయ విశ్వవిద్యాలయం బోర్డు సభ్యులుగా, బోధన, పరిశోధన రంగంలో 32 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నారు. ఈమె పర్యవేక్షణలో 16 పీహెచ్డీ డిగ్రీలు, 25 ఎమ్మెల్సీ అగ్రికల్చరల్ ప్లాంట్ పాథాలజీ అండ్ ఎంటమాలజీ డిగ్రీలకు గైడెన్స్ అందించడం జరిగింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులను గోల్డ్ మెడల్స్ లను తీసుకున్నారు. 2015 సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, 2010 సంవత్సరంలో వర్సిటీలో ఉత్తమ అధ్యాపకురాలు అవార్డును తీసుకున్నారు. ఐ కార్ ఫెలోషిప్ గా సీనియర్ ఫెలోషిప్, జూనియర్ ఫెలోషిప్ అవార్డులను కూడా తీసుకున్నారు. ఈమె పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్స్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉప కులపతిగా బాధ్యతలు తీసుకోనున్న డాక్టర్ ఆర్. శారదకు పలువురు వర్సిటీ అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్సిటీలోని వివిధ కళాశాలల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అభివద్ధి పథంలో నడిపించేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

వర్సిటీలలో విభాగాల విలీన ప్రక్రియ వెంటనే ఆపండి

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విభాగాల విలీన ప్రక్రియలో భాగంగా వివిధ విభాగాలను అడ్డదిడ్డంగా పోస్టుల సంఖ్యను కుదించడం పట్ల అకడమిక్ కన్సల్టెంట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డికి, రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్ లకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు కల్లూరు కిషోర్ కుమార్ రెడ్డి, ఐఎస్ కిషోర్ లు మాట్లాడుతూ విభాగాల విలీన ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దాదాపుగా 16 విశ్వ విద్యాలయాల్లో ఉన్నత విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టి లాంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఏపీ పీజీ సెట్ రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తూ ఎంతో మంది రాయలసీమలో ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాల, నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బడ్జెట్ పోస్టులకు ఇప్పటివరకు పూర్తి చేయకుండా, దాదాపుగా 2007లో భర్తీ చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల ప్రక్రియ ఈరోజు వరకు కూడా భర్తీ చేయకపోవడం బాధాకరమన్నారు. అప్పుడు జాయిన్ అయిన ఆచార్యులు ఎంతోమంది పదవి విరమణ పొందారని తెలిపారు. వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఎటువంటి క్వాలిఫై పరీక్ష లేకుండా డైరెక్ట్ ఇంటర్వ్యూలు నిర్వహించి అపార్మెంట్లు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వరి, సునీత, దాము యాదవ్, శివశంకర్ రాయల్, బాలు, సుధేష్ణ, వీరారెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుత సంచారంపై అప్రమత్తంగా ఉండండి : వీసీ

చిరుత కలకలంపై యూనివర్సిటీలో దిశానిర్దేశం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చిరుత సంచరిస్తుందనే వార్తల నేపథ్యంలో విసి ఆచార్య కె.రాజారెడ్డి ఎస్వియూ అధికారులతో సమావేశమై తీసుకోవలసిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఎస్వియూలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, వార్డెన్లు , ఇంజనీరింగ్ అధికారులతో ఈ అంశంపై చర్చించారు. తితిదే. లాగా కట్టుదిట్టమైన ఏర్పాట్లకు సిద్ధం కావాలని చెప్పారు. విద్యార్దులకు, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందీ కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలకు ఉపక్రమించమని అధికారులను కోరారు. చీకటి ప్రాంతాల్లో లైటింగ్ వేయడం, పొదలను తొలగించడం వంటి పనులు చేయాల్సిందిగా యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. జిల్లా అటవీశాఖ అధికారితో ఫోన్‌లో మాట్లాడి పులులు రాకుండా చర్యలు తీసుకోమని కోరారు. బోన్లు ఏర్పాట్లు చేయమని అన్నారు. యస్వీయూ పోలీస్ స్టేషన్ పరిధిలో రక్షక వాహనాన్ని రాత్రి సమయాల్లో తిరిగేలా సంబంధిత అధికారులకు లేఖలు పంపే ఏర్పాటు చేశారు. హాస్టల్స్ లో వ్యర్థభోజన పదార్థాలకోసం వచ్చే కుక్కలు , ఆ కుక్కల కోసం వస్తున్న పులుల విషయమై జాగ్రత్త వహించాలని కోరారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఆచార్య పద్మనాభం, ఆచార్య తులసీ రామకష్ణారెడ్డి, ఆచార్య ఆర్వీఎస్ సత్యనారాయణ, ఆచార్య పద్మావతి, ఆచార్య శ్యామ్మోహన్ డేవిడ్ రాజు, ఆచార్య దామోదర్ రెడ్డి, ఆచార్య వెంకటేశ్వర్లు, డా. బాలాజి, ఇంజనీర్ తాండవకష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో...

సర్దార్ గౌతు లచ్చన్నకు ఘన నివాళి

తిరుపతి(మంగళం): రైతుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి, మహాత్మా గాంధీ స్ఫూర్తితో 21 సంవత్సరాలకు స్వాతంత్రోద్యమంలో పాల్గొని అనేక పర్యాయాలు జైలు జీవితం గడిపిన సర్దార్ గౌతు లచ్చన్నకు బుధవారం తిరుపతి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా యార్లపల్లి గోపి మాట్లాడుతూ గౌత లచ్చన్న యువతకు ఆదర్శప్రాయుడని, ఆయన వ్యక్తిత్వాన్ని అందరూ అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తుమ్మల చంగయ్య గౌడ్, తిరకాల చిరంజీవి గౌడ్, అరగొండ బాలకష్ణ గౌడ్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ...విదేశీయుల పాలనలో మగ్గిపోతున్న భరతమాత దాస్య శృంఖలాలను ఛేదించి, బానిస బతుకుల నుండి భారతీయులను కాపాడటానికి అలుపెరుగని పోరాటం చేసి, బలహీన వర్గాలకు అండగా నిలబడ్డ గొప్ప సామాజిక పోరాటం యోధుడు, బడుగుల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న అని తెలుగుదేశం పార్టీ నాయకులు స్మరించుకున్నారు. రైతు బాంధవుడిగా, సంఘసంస్కర్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా అనేక పోరాటాలు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వన్నె తెచ్చిన అచ్చ తెలుగు వాడు, బలహీన వర్గాల ఆరాధ్యదైవం సర్దార్ గౌతు లచ్చన్న గారి 115 వ జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం, బిపి అగ్రహారం కూడలి వద్ద ఏర్పాటు చేసిన లచ్చన్న గారి విగ్రహానికి పూజాదికాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. మిన్నల్ రవి, కన్నావరం హరిబాబు, సుబ్బయ్య, ప్రకాష్ నాయుడు, కాసరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తిరుపతి కళ్యాణి డాం వద్దగల పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ఏడాదిపాటు దాదాపు రెండువేల మంది పోలీసులకు సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణా తరగతులు సేవా భావంతో నిర్వహించినందుకు గాను పీటీసీ ప్రిన్సిపాల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి ప్రశంసా పత్రాలతో పాటుగా జ్ఞాపకలను అందించారు. ప్రశంసా పత్రాలను అందుకొన్న వారిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తిరుపతి డిస్ట్రిక్ట్ చైర్మన్ డాక్టర్ వి. ప్రసాద్, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ డాక్టర్ ప్రతీత్ ఉన్నారు.

కస్టమ్స్ శాఖ పేరుతో సైబర్ నేరాలు : ఎస్‌పి

తిరుపతి సిటీ : సైబర్/ఆన్లైన్ మోసగాళ్లు కస్టమ్స్ శాఖ పేరుతో అమాయకులైన వినియోగదారులను వంచిస్తున్నారని, దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వారు ప్రజలను హెచ్చరిస్తున్నారని తిరుపతి జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విదేశాల నుంచి మీకు ఖరీదైన బహుమతి వచ్చిందని చెబుతూ దానికి కస్టమ్స్ క్లియరెన్స్ కోసం కొంత నగదు తమ బ్యాంకు ఖాతాకు బదిలీ చేయాలని ఫోన్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. కస్టమ్స్ డ్యూటీ డబ్బులు వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేయాలని సూచిస్తూ ఇండియన్ కస్టమ్స్ ఎప్పుడూ కోరదు. ఫోన్ కాల్, ఎస్ఎంఎస్ ద్వారా సంప్రదింపులు జరపదు. ఎటువంటి సమాచారం అయినా పరోక్ష పన్నులు, సుంకాల కేంద్ర మండలి(సిబిఐసి) వెబ్ సైట్ లో వెరిఫై చేసిన డాక్యుమెంట్ ఐడెంటిఫికేషన్ నెంబర్(డిఐఎన్) ద్వారానే ఇండియన్ కస్టమ్స్ ఇస్తుంది" అని పేర్కొన్నారు. ఇండియన్ కస్టమ్స్ పేరుతో ఏదైనా డాక్యుమెంట్ లేదా ఈమెయిల్ వస్తే ముందుగా అందులో డిఐఎన్ ఉందా? లేదా? అని పరిశీలించుకోవాలని తిరుపతి జిల్లా ప్రజలకు సూచించారు. తిరుపతి జిల్లా ప్రజలు ఎవరైనా ఈ తరహా మోసాలకి గురి అయితే వెంటనే అప్రమత్తమై గోల్డెన్ హావర్స్ అయిన 24 గంటల లోపు ఫిర్యాదు చేసినట్లైతే బాధితులకు న్యాయం జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయి. నేషనల్ సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

ఏఆర్ డిఎస్పి రవీంద్రా రెడ్డిని అభినందించిన ఎస్పీ

పాతచిత్రం

ప్రజాశక్తి తిరుపతి సిటీ

ఇండియన్ పోలీస్ మెడల్ గ్రహీత ఏఆర్ డిఎస్పి అడ్మిన్ రవీంద్రా రెడ్డిని తిరుపతి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇదే స్పూర్తితో మరింత ఉత్తమ సేవలను పోలీస్ శాఖకు అందించి మరిన్ని మెడల్స్‌ను పొందాలని ఆకాంక్షించారు. మెడల్ గ్రహీత సాయుధ దళ పరిపాలన డిఎస్పి రవీంద్రారెడ్డిని ఆదర్శంగా తీసుకొని తిరుపతి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ.. ప్రజలకు మరింత మెరుగైన, ఉత్తమమైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు, కులశేఖర్, విమల కుమారి, మునిరామయ్య, లక్ష్మీనారాయణ, ఎస్బి డిఎస్పి గిరిధర, ఏఆర్ డిఎస్పిలు నందకిషోర్, చంద్రశేఖర్, ఆర్ఐలు పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ' డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ', ఎస్వీసిఈ సంయుక్త ఆధ్వర్యంలో ' మెకానికల్– ఏరోస్పేస్ ఇంజనీరింగ్ కోసం సంకలిత తయారీలో(ఆడిటివ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్) పురోగతి అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం ప్రారంభమైన జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ఐఐటి ఖరగ్పూర్ మాజీ ప్రొఫెసర్ డాక్టర్ వి. వాసుదేవరావు, రిసోర్స్ పర్సన్ గా డిఆర్డిఓ బెంగళూరు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.రామ్ ప్రభు, అమరరాజా బ్యాటరీస్ అసిస్టెంట్ మేనేజర్ డాక్టర్ డి. శ్రీధర్ నాయుడు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ పి. వెంకటరామయ్య పాల్గొని విద్యార్థులకు ఆడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ అంశాన్ని వివరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం. చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ అండ్‌డిహెచ్ డాక్టర్ సి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జ్ఞాపికను అందిస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి

రుయా హాస్టల్లో భద్రత పెంచుతాం : సూపరింటెండెంట్



తిరుపతి సిటీ : రుయా ఆసుపత్రి ప్రాంగణంలోనే హాస్టల్స్ వద్ద భద్రత మరింత పెంచి తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం జరిగిన ఘటనలో ఓ విద్యార్థి మద్యం మత్తులో సీనియర్లపై దాడి చేశారన్నారు. 2019 బ్యాచ్ స్టూడెంట్ గణేష్ 2018 సీనియర్ విద్యార్థులపై దాడి చేశాడన్నారు. నిందితుడు గణేష్ ఆల్కహాల్ తీసుకున్నట్లు పోలీసుల విచారణ లో వెల్లడైంది. వైద్య పరీక్షల్లో భాగంగా నార్కోటిక్ ఎనాలసిస్ టెస్ట్ చేస్తున్నామని తెలిపారు. గాయపడిన ప్రవీణ్ ఆరోగ్య పరిస్థితి నిలకడ గా ఉందని తెలిపారు.

'మిషన్ రాయలసీమ' కరపత్రాల పంపిణీ

తిరుపతి(మంగళం): రాయలసీమ ప్రాంతపు సమస్యలు పరిష్కారం చేయడానికి, జీవనం అభివద్ధి బాట పట్టించేందుకు హామీ ఇస్తూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా మిషన్ రాయలసీమను ప్రకటించారని తిరుపతి మాజీ శాసన సభ్యురాలు సుగుణమ్మ అన్నారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలి పరిసర ప్రాంతాలలో తెలుగు యువత నాయకులతో కలిసి మిషన్ రాయలసీమ ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు ఆర్పి శ్రీనివాస్, మధుబాబు శ్రీనివాస యాదవ్, కరణం సందీప్ పాల్గొన్నారు.

18 నుంచి త్యాగరాజ స్వామి ఉత్సవాలు

తిరుపతి సిటీ: శ్రీ త్యాగరాజ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు శ్రీ త్యాగరాజ స్వామి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు శ్రీ త్యాగరాజ ఫెస్టివల్ కమిటీ కార్యదర్శి కంచి రఘురామయ్య తెలిపారు. స్థానిక కపిలతీర్థం రోడ్డులోని త్యాగరాజ భవన్ లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాల ప్రారంభోత్సవానికి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్యఅతిథి గా హాజరవుతారని, 20వ తేది జరిగే కార్యక్రమానికి తిరపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మోహన్ సుందరం, భానుమూర్తి, ప్రభాకర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రజాశక్తి-క్యాంపస్: జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించిన దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు, ప్రవేశ పరీక్ష విధానం, దరఖాస్తుల సమాచారానికి విశ్వం పోటీ పరీక్షల సమాచార కేంద్రంలో పొందవచ్చని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.యస్.విశ్వనాథ రెడ్డి బుధవారం తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఫోన్ 86888 88802 / 9399976999 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-క్యాంపస్: వెంకటగిరిలోని గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన ఉదయం 9 గంటల నుంచి జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎస్ శ్యామ్ మోహన్, గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఉమ రాణి సంయుక్తంగా బుధవారం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి పాస్/ఫెయిల్ నుంచి ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ లేదా ఐటిఐ లేదా డిప్లొమా లేదా ఇంజనీరింగ్ లో ఉత్తీర్ణత సాధించిన యువతీ,యువకులు అర్హులన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ, యువకులు ఆధార్ కార్డ్ జిరాక్స్, 5 బయోడేటా, జిరాక్స్ సర్టిఫికెట్స్ తో తప్పని సరిగా తీసుకొని రావాలన్నారు. మరిన్ని వివరాలకు కింద ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో, లేదా ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.రిజిస్ట్రేషన్ లింక్:http://bit.ly/43biYYa, ఫోన్ నెంబర్:9491458910, 9177508279.

ప్రభుత్వ వసతి గృహంలో క్రీడలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని ప్రభుత్వ పరిశీలన వసతి గృహంలోని బాలురకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో క్యారమ్స్, వాలీబాల్ క్రీడలను బుధవారం నిర్వహించారు. సమాజానికి దూరమై ప్రభుత్వ పరిశీలన వసతి గృహంలో ఉన్న బాలురకు ఇటువంటి ఆటవిడుపు కార్యక్రమాలు నిర్వహించడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు ముందుకు రావడం అభినందనీయమని చీఫ్ ప్రొబేషన్ సూపరింటెండెంట్ బి.మధుసూదన్ రావు అన్నారు. ఈ కార్యక్రమానికి మధుసూదన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని విలువైన విషయాలను బాలురకు వివరించారు. కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఈడీ అనిల్ కుమార్, జనరల్ మేనేజర్ రోహిత్ మోహన్, డిప్యూటీ జనరల్ మేనేజర్ కుమార్, బందావన్ కుమార్, తిమ్మప్ప, హోమ్ సూపరింటెండెంట్ షణ్ముఖ రావు, ఐపీఎ లక్ష్మీపతి పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ప్రజాశక్తి-పిచ్చాటూరు: మండలంలోని ఆడవికోడియం బేడు, గోవర్ధన్ గిరి పంచాయతీలో ఉప ఎన్నికల నేపథ్యంలో పుత్తూరు డిఎస్‌పి శ్రీనివాసులు బుధవారం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ నారాయణ రాజు కండ్రిగ వద్ద అంగన్వాడీ కేంద్రం, ఆడవికోడియం బేడు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు, పోలింగ్ స్టేషన్ పరిధిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎస్సై వెంకటేశ్వర్లుకు సూచించారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలకు జరుగకుండా గట్టి చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల ప్రచారం 17 సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. అనంతరం ఉప ఎన్నికలు జరుగుతున్న పంచాయతీలో 144 సెక్షన్ అమలులోకి వస్తుందని తెలిపారు. ప్రజలు గుంపులుగా ఉండకూడదని హెచ్చరించారు. ఆడవికోడియం బేడు పోలింగ్ స్టేషన్‌లో నాడు నేడు పనులు సంబంధించిన మెటీరియల్ ఇతర ప్రాంతాలకు తరలించాలని ఎస్సైకు ఆదేశించారు.

శాంతియుతంగా ఉప ఎన్నికలు జరిపించాలి

ప్రజాశక్తి-పిచ్చాటూరు: మండలంలోని ఆడవికోడియం బేడు, గోవర్ధన్ గిరి పంచాయతీలో ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో శాంతియుత వాతావరణంలో ఉప ఎన్నికల నిర్వహణకు గట్టి చర్యలు చేపట్టినట్లు తహశీల్దార్ మధుసూదన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన పిచ్చాటూరు తహశీల్దార్ కార్యాలయంలో ఎంసిసి కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీరు తొలగించాలి

ప్రజాశక్తి-కోట: మురుగునీటిని తొలగించాలని కోట గ్రామంలోని ఆకుతోట దిబ్బ ప్రాంత ప్రజలు, కోట మండల టీడీపీ నాయకులు బుధవారం కోట పట్టణ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్ ఆధ్వర్యంలో సమస్యగా మారిన మురుగు కాలువలో బైఠాయించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పంటకాలువను ఇటీవల పూడ్చటంతో మురుగు నీరు వీధులు, ఇళ్లల్లోకి ప్రవహిస్తోందని, సత్వరమే పూడికతీత చర్యలు చేపట్టాలని కోట తహశీల్దార్, ఎంపీడీఓలకు ఆకుతోట దిబ్బ పరిసర ప్రాంత ప్రజల నుండి సంతకాలు సేకరించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ తిరుపతి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తీగల సురేష్ బాబు, కోట ఎంపీటీసీలు దారా సురేష్, షేక్ బాబు, షేక్ నౌషాద్, బీజేపీ నాయకులు సారంగం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు వ్యవసాయ శాఖ అధికారిణి భారతి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చి రొట్టె విత్తనాలను పంట పొలాల్లో సాగు చేస్తే భూమిలో సత్తువ పెరుగుతుందని తెలిపారు. 10 కేజీల జీలగలు ధర రూ. 790 లు కాగా 50 శాతం రాయితీపై రూ 395 లకు, 10 కేజీల జనుము రూ 840 కాగా 50 శాతం రాయితీపై రూ 420 లకు, పిల్లి పెసర 10 కేజీలు రూ 970 లు కాగా 50 శాతం రాయితీపై రూ.485లకు పంపిణీ చేస్తున్నామన్నారు. వీటిని బయోమెట్రిక్ విధానంలో రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు. జనుము, జీలగలు, పిల్లి పెసర కావలసిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకాలు తీసుకొని రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీఎం కిసాన్ కొరకు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి



ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండల అభివృద్ధికి అధికారులు అందరూ మరింత కృషి చేయాలని అమర్‌నాథ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు కలిసి ఎంపీడీవో అధ్యక్షతన స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల హౌసింగ్‌కు సంబంధించి ఇప్పటివరకు 1106 ఇండ్ల నిర్మాణానికి అనుమతి రాగా, అందులో 548 ఇండ్లు పూర్తిగా నిర్మాణం జరిగిందని, కొత్తగా ఇంటికి 324 మంది దరఖాస్తులు చేసుకోగా ఇంత వరకు శాంక్షన్లు రాలేదని హౌసింగ్ అధికారులపై మండిపడ్డారు. ఉస్తికాయల పెంట సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ మండలంలోని ఎల్లమంద, నెరబైలు, యర్రావారిపాలెం లలో గల మూడు పీహెచ్‌సీ కేంద్రాలలో వైద్యులు సరిగా ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, 104 వచ్చినప్పుడు మాత్రమే వైద్య పరీక్షలు చేస్తున్నారని, మిగతా సమయంలో ప్రజలను డాక్టర్లు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఆర్‌బికెలో జొన్నలు, మొక్కజొన్నలు, ఉలవలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండల ఇరిగేషన్ లో తుడా ఆధ్వర్యంలో ఇప్పటివరకు 48 పనులు జరిగాయని, రోడ్డుకి ఇరువైపులా సైడ్ బోర్డులు పెట్టాలని పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే మండలంలో కొత్త ఓటర్లపై సర్వే నిర్వహించి ఆన్లైన్ చేస్తున్నామని రైతులకు పాసుబుక్కుల్లో సర్వే నంబర్లు ఆన్లైన్ కావడానికి కొంత సమయం పడుతుందని రెవెన్యూ సిబ్బంది తెలిపారు. మండలంలో నిర్మించిన సచివాలయ, ఆర్బీకే, వెల్నెస్ బిల్డింగులకు బిల్లులు చెల్లించామని పీఆర్‌ఏఈ తెలిపారు. మండలంలో రైతులకు కరెంటు కోతలు లేకుండా అందించేందుకు చూస్తున్నావని ఎలక్ట్రికల్ ఏఈ తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 2300 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలో బ్యాగులు, బుక్కులు, బూట్లు లాంటివి సక్రమంగా అమలు జరుగుతున్నాయని ఎంఈఓ బాలసుబ్రమణ్యం తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ ఆశారాణి, ఆర్ అండ్ బి ఏఈ మాధవ్, ఎంపీపీ, వైసీపీ నాయకులు చెంగల్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ మహాసభలను జయప్రదం చేయండి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఆటో వర్కర్స్ జిల్లా మహాసభలు ఈ నెల 27వ తేదీన శ్రీకాళహస్తి సీఐటీయూ ఆఫీస్‌లో జరగనున్నట్లు బుధవారం పుత్తూరు అంబేద్కర్ సర్కిల్‌లో సిఐటియు నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్, ఆటో యూనియన్ కార్యదర్శి మురళి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ ధరలు, ట్యాక్సీ పెనాల్టీలను పెంచడంతో ఆటో వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో వర్కర్లలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఈ చలానా వెంటనే రద్దు చేయాలని, ప్రైవేట్ ఆటో ఫైనాన్స్ అక్రమాల నుండి కాపాడాలని, ఆటో స్టాండ్ ప్రతి కూడలిలో అనుమతి ఇవ్వాలని, జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని, ఆటోలకు బ్యాంకు ద్వారా సబ్సిడీ లోన్ తో రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పైన తెలిపిన సమస్యలపై ఈ మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని, ఆటో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, విజయ్, సుధాకర్, ప్రవీణ్ కుమార్, రమేష్, సుబ్రమణ్యం, కె వెంకటేష్ (కె.వి.పురం), వెంకటేష్ (కె.బి.ఆర్.పురం), నాయుడు, హరీష్ పాల్గొన్నారు.

'హిందువుల మనోభావాలు పట్టని టీటీడీ'



ప్రజాశక్తి-గూడూరు రూరల్: టీటీడీ పాలకమండలి అనాలోచిత నిర్ణయాలు హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని జనసేనపార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి జిల్లా గూడూరులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో హిందువులపై, హిందూ ఆలయాలపై దాడులు పెరిగాయన్నారు. తిరుమలకు వెళ్ళు భక్తుల రక్షణ అగమ్య గోచరంగా మారిందని ఇటీవల చిరుత పులి దాడిలో ఒక బాలిక మృతి చెందడం బాధాకరమన్నారు. గతంలో ఓ బాలుడిపై చిరుతపులి దాడి చేసి గాయపరచిన సంఘటనను టీటీడీ పాలకమండలి సీరియస్‌గా తీసుకొని ఉంటే, బాలిక ప్రాణాలకు ముప్పు ఉండేది కాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టకుండా, ప్రమాదం జరిగిన పిదప ఎక్స్‌గ్రేషియోలు ఇచ్చి చేతులు దులుపుకుంటుందని విమర్శించారు. ప్రమాదాలు జరుగకుండా సూచికబోర్డులు, ప్రమాద హెచ్చరిక బోర్డులు, జాగ్రత్తలపై అవగాహనా కల్పించకపోవడాన్ని తప్పుబట్టారు. తిరుమలకు నడిచి వెళ్ళు భక్తులకు ఊత కర్రలు ఇస్తామని వాటితో అడవి మృగాల భారి నుండి ఇబ్బందులు ఉండవని టీటీడీ ఛైర్మన్ చెప్పడం బాధ్యతా రహితంగా ఉందని విమర్శించారు. సమావేశంలో పట్టణ కార్యదర్శులు కుమార్, అవినాష్, శంకర్ రాకేష్, సంతోష్, సాయి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా ధనుంజయ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కోట: వైసీపీ సీఈసీ సభ్యుడు, ప్రముఖ వ్యాపార వేత్త కొడవలూరు ధనుంజయ రెడ్డి (డీఆర్) 69వ జన్మదిన వేడుకలు నెల్లూరులోని ఆయన స్వగృహంలో బుధవారం ఘనంగా జరిగాయి. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నెల్లూరుకు వెళ్లి ధనుంజయ రెడ్డికి గజమాలలు వేసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోట మండలానికి చెందిన వైసీపీ నాయకులు చేవూరు నాగేశ్వరావు, పుట్టా నారాయణ, చిట్టేటి ఉపేంద్ర, గోనుపల్లి మస్తాన్ లు తమ అభిమాన నేతకు ఘనంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. డీఆర్ 69 వ జన్మదినం సందర్భంగా వైయస్ఆర్ సీపీ జెండా రంగులు,డీఆర్ చిత్రపటాలతో అభిమానులు ఏర్పాటు చేసిన 69 కిలోల భారీ జన్మదిన కేకు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది..'డీఆర్' అభిమానుల నినాదాలతో ఇంటి ఆవరణం అంతా సందడి నెలకొంది. అభిమానులు సమక్షంలో డీఆర్ జన్మదిన కేకును కట్ చేసారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు చేవూరు నాగేశ్వరావు, పుట్టా నారాయణ, చిట్టేటి ఉపేంద్ర, గోనుపల్లి మస్తాన్ లు మాట్లాడుతూ ప్రతి యేటా ఆగస్టు 16 అనేది తమకు పండుగ రోజని అభిప్రాయపడ్డారు.

16వ వార్డులో పోలేరమ్మ జాతర

ప్రజాశక్తి-వెంకటగిరి: స్థానిక గ్రామశక్తి శ్రీ శ్రీ పోలేరమ్మ జాతరను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో 16 వార్డు కౌన్సిలర్ ధనియాల రాధమ్మ బుధవారం థాంక్యూ సీఎం సార్ అంటూ పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా వెంకటగిరి ప్రజలు కన్న కలలను నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి సారథ్యంలో సాధ్యమైందని తెలిపారు. నేతన్న నేస్తం కార్యక్రమానికి గత నెల 21వ తేదీ వెంకటగిరి కి వచ్చిన ముఖ్యమంత్రితో వెంకటగిరి ప్రజల తరపున పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగ ప్రకటించమని కోరగా వెంటనే ప్రజల తరపున సీఎంకు, నియోజకవర్గ కన్వీనర్‌కు కతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. రామ్ కుమార్ రెడ్డి ఆదేశం మేరకు ప్రతి వార్డు కౌన్సిలర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ సీఎం కి అభినందనలు తెలియజేసినట్లు తెలిపారు. అమ్మవారికి నైవేద్యం, ప్రసాదాలు వెంకటగిరి రాజా సాయి కష్ణ యాచంద్ర సూచనల మేరకు చేయించామని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ నక్క భానుప్రియ, జిల్లా గ్రంథాలయ శాఖ ఛైర్‌పర్సన్ దొంతు శారద, వైసీపీ పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు, వైస్ ఛైర్మన్లు శాతరాశి బాలయ్య, ఉమామహేశ్వరి తదితరులు ఉన్నారు.

'ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల్లేవు'

ప్రజాశక్తి-కెవిబి పురం: ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల్లేవని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి చేరేందుకు ప్రతి పంచాయతీలోనూ సచివాలయాలు, వాలంటీర్లను ఏర్పాటు చేసి వారి ద్వారా ప్రభుత్వం సంక్షేమ పథకాలను వారి ఇళ్ల వద్దకు నేరుగా చేరుస్తున్నామని తెలిపారు. అమ్మ ఒడి, రైతు భరోసా, విద్యా దీవెన, ఆసరా వంటి పథకాలను ఏర్పాటుచేసి మధ్య దళారుల వ్యవస్థ లేకుండా నేరుగా వారి వారి ఖాతాలోకి నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్యేశ్యంతో సీఎం జగన్ ఈ పథకాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మునిలక్ష్మీ నందకుమార్, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ కష్ణయ్య, వైస్ ఎంపీపీ డేరాల శ్రీనివాసులు, జడ్పిటిసి మూర్తి మునియమ్మ, తహశీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలో దుకాణాల ముందు ద్విచక్ర వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, టీ దుకాణాలలో గంటల తరబడి కూర్చోవడం, సిగరెట్ తాగడం రోడ్డుకు, ఇరువైపులా ఎక్కడ బడితే అక్కడ ద్విచక్ర వాహనాలను నిలిపివేయడం వంటి పనులు చేయరాదని బుధవారం ఎస్ఐ వెంకట మోహన్ ట్రాఫిక్ నియంత్రణకు ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దుకాణాల ముందు ద్విచక్ర వాహనాలు పార్కు చేసి గంటల తరబడి ఉంటే దుకాణదారుడే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ద్విచక్ర వాహనాల ద్వారా ఎటువంటి సమస్య ఉన్న 100కు డయల్ చేయాలని చెప్పారు. తాగి ద్విచక్ర వాహనం నడిపిన, ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లిన, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్థానికులకు అవకాశం ఇవ్వాలి



ప్రజాశక్తి-బుచ్చి నాయుడు కండ్రిగ: మండలంలోని కనమనంబేడు గ్రామంలో గల ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఇచ్చే ఉద్యోగాలలో స్థానికులకు అవకాశం కల్పించాలని బుధవారం సింగల్ విండో ఛైర్మన్ హరినాథ్ రెడ్డి నెల్లూరు టౌన్‌లోని ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ రాణి మంద కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాల నిర్మించడానికి గ్రామస్తులందరూ సహకరించారని తెలిపారు. దీనిపై స్పందించిన ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ పాఠశాలలో కొత్తగా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చినప్పుడు తప్పకుండా లోకల్ వారికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం హెల్త్ సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.అనన్య ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అనన్య మాట్లాడుతూ యూనివర్సిటీలోని అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, స్టూడెంట్స్‌కు ఈ నేత్ర శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ సుభాష్ రెడ్డి విద్యార్థులకు, అధ్యాపకులకు, సహాయక సిబ్బందికి నేత్ర పరీక్షలు నిర్వహించి చికిత్సలను చేశారు. కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోపణలపై విచారణ జరిపిస్తాం

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ గోపి పై కొంతమంది ఫిర్యాదు చేయడంతో బుధవారం ఆర్డీవో కిరణ్ కుమార్ ప్రభుత్వ హాస్పిటల్‌లో ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ గోపి పై ఫిర్యాదులు వచ్చాయని దీనిపై బాధితులతో మాట్లాడడం జరిగిందని, వైద్య శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ ఏసీబీ అధికారులు విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తుందని, ఎటువంటి అవినీతికి పాల్పడినా సహించేది లేదన్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ పరీనా, డాక్టర్ రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళల భవిష్యత్

ప్రజాశక్తి-రేణిగుంట: టీడీపీతోనే మహిళల భవిష్యత్తు బాగుంటుందని శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి అన్నారు. బుధవారం 'మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలంలోని అన్నాసంపల్లి, తిమ్మాయ గుంట, అంకమ్మ నాయుడు మిట్ట, పద్మావతి పురం, ఆర్ అగ్రహారంలలో ఆమె ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి బొజ్జల బందమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రోడ్లు, డ్రైనేజీ సమస్యలను రిషిత రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రిషిత రెడ్డి స్పందిస్తూ రాబోయే ఎన్నికలలో టీడీపీ గెలిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, కన్నన్ రెడ్డి, రవి, నాదముని, సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకట ముని రెడ్డి, మునస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో గెలిపించాలి

ప్రజాశక్తి-పిచ్చాటూరు: భారీ మెజారిటీతో గెలిపించాలని మండలంలోని అడవికొడియంబేడు వైసీపీ సర్పంచ్ అభ్యర్థి కె.కిరణ్ కుమార్ కోరారు. బుధవారం ఆయన అడవికొడియంబేడులో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి పుష్పవతి మరణంతో ఈ ఎన్నికలు జరుగుతున్నాయని, ఆమె స్థానంలో బరిలో నిలిచిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే తన భార్య జడ్పీటీసీ సభ్యులుగా, తన తండ్రి గతంలో రెండు సార్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంటి వివిధ హెూదాల్లో పనిచేసి పంచాయతీ అభివద్ధికి మా కుటుంబం అన్ని విధాలుగా కృషి చేసిందన్నారు. తండ్రి కె.వి భాస్కర్ నాయుడు, భార్య విష్ణుప్రియ తో కలిసి కిరణ్ కుమార్ పంచాయతీలోని ప్రతి ఇంటికీ వెళ్ళి మంచం గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఎంపిటిసి రమేశ్ రాజు పాల్గొన్నారు.

కంప్యూటర్ల వితరణ



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విప్రో కంపెనీ యాజమాన్యం సౌజన్యంతో శానంపూరి అశోక్, తన స్నేహితులు కలసి పుత్తూరు మండలం పరమేశ్వర మంగళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుత్తూరు మున్సిపాలిటీ కి చెందిన చిన్నబ్బ నాయుడు కండ్రిగ, కుందిమకుల గుంట, ఎగువ కనకంపాళ్యం, దిగువ కనకం పాళ్యం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రూ.3 లక్షల విలువైన 10 కంప్యూటర్లను అందించారు. అనంతరం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కంప్యూటర్లు అందించినందుకు విప్రో కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విప్రో కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హరిప్రియ దంత వైద్యశాల వారిచే ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు హరిప్రియ దంత వైద్యశాల వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ దశరథ రామయ్య, రెండో పట్టణ సీఐ వెంకటేశ్వరరావు, వారి సిబ్బంది, హరిప్రియ దంత వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రీసర్వే కు సహకరించాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పార్లపల్లి గ్రామ రెవెన్యూ చేపట్టిన భూముల రీ సర్వేకు సహకరించాలని వీఆర్వో సుధా తెలిపారు. బుధవారం పార్లపల్లి గ్రామంలోని భూముల రీసర్వేను వీఆర్వో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూముల రీసర్వే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. భూముల రీ సర్వేలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. సాగులో ఉన్న వారి పేరుపై భూమికి పాస్ పుస్తకాలు వస్తాయని ఆన్ లైన్‌లో వారి పేరు నమోదు అవుతుందన్నారు. భూమి కొలతలు పక్కాగా ఉంటాయని, హద్దురాళ్లను ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని మండల జడ్పీటీసీ సభ్యురాలు ఆరని ప్రతిమ తెలిపారు. బుధవారం బుచ్చినాయుడు కండ్రిగ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆజాదీకా అమత్ మహోత్సవంలో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమంలో ఆమె శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉప సర్పంచ్ మునిరాజా, ఏపీవో భానుప్రియ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సర్వే

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు రెండో పట్టణ పరిధిలోని కోర్ట్ సెంటర్, నరసింగ రావు పేట, బీసీ కాలనీ, ఎస్ఆర్ఏ టాకీస్, తదితర ప్రాంతాల్లో సీపీఎం నాయకులు పర్యటించి స్థానిక సమస్యలపై బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజలు రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్ట్ లేదని, వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని తదితర సమస్యలు తమ దష్టికి తీసుకువచ్చారన్నారు. సమస్యలను సంబంధిత అధికారుల దష్టికి తీసుకువెళ్ళి, పరిష్కారానికి కషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, పట్టణ నాయకులు సురేష్, బి.వి.రమణయ్య, గోపీనాథ్, పెంచల్ ప్రసాద్, బి.చంద్రయ్య, నారాయణ పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE AT PUTTUR
O.S.NO. 346 / 2021

Between: -
1. P.R. Ammulu and others ....Plaintiffs
And:-
P.R. Kumar ....Respondent

SUMMONS TO THE DEFENDANT

To
P.R. Kumar,
S/o. Late P. Raju Mudaliar,
Residing at D.No.12-370, B.C. Colony,
Narayanavanam Village & Post,
Narayanavanam Mandal,
Tirupati Dist.

Please take Summons that, the plaintiffs have filed the above suit against you, for permanent injuction with regard to suit property and the same is posted on 21-08-2023, for your appearance. If you have got any objections you may appear before the above said Court at 10.30 A.M. on 21-08-2023, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte.

Sri. G. Payani, B.A., B.L.,
Advocate for the Plaintiff, Puttur.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE OF PILER
O.S.NO. 46 / 2016

Between: -
B. Chandrasekhar Raju ....Plaintiff
And:-
T. Dhana ....Defendant

SUIT SUMMONS TO THE DEFENDANT

To
T. Dhana,
W/o. T. Bhaskara,
Durgasamudram Village,
Tirupati Rural Mandal,
Tirupati District.

Please take notice that the above suit is posted to 21-08-2023 for your appearance in person or through your advocate, failing which the above suit will be decided exparte.

(By order of the Court)
R. CHANDRASEKHAR,
Advocate for Plaintiff,
Piler.

IN THE COURT OF THE III[rd] ADDL DISTRICT JUDGE :: TIRUPATI
I.A.NO.347 / 2022,
O.S.NO.19 / 2011.

Nagaveti Subramanyam Achari ....Petitioner/Plaintiff
Vs
A. Chenchu Lakshmi @ Chenchu Munemma and others ...Respondents/Defendants

Notice to the Proposed Repondents No. 7 to 9

R.7 Y. Radhakrishna,
H/o Late A. Eswaramma
R.8 Y. Janaki Prasad,
S/o Y. Radhakrishna,
R.9 Y. Hari,
S/o Y. Radhakrishna,
R7 to R9 are Residing at Cherlopalli Village,
Near Alipiri By Pass Cross Road,
Chendragiri Mandal,
Chittoor Dt.

Please take notice that petition has filed against you to add L.R.S of A. Eswaramma and case is posted to 24-08-2023 for your appearance you may appear either in person or by Advocate on 24-08-2023 at 10.30 A.M if you failed to do so the case will be decided in your absence.

M. Penchalaiah,
Advocate for Petitioner.

మహారాజశ్రీ పీలేరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
HMOP. No.6 Of 2023

కె.రాజ దిలీప్‌కుమార్. ...పిటీషనర్
Vs
డి.దివ్య. ...రెస్పాండెంట్

రెస్పాండెంట్‌నకు నోటీసు

రెస్పాండెంట్ :
డి.దివ్య, W/o కె.రాజదిలీప్‌కుమార్, D/o దేవరాజులు, డోర్ నెం.14-84/1ఎ, ఎల్‌బినగర్, తిరుపతి టౌన్-517502, తిరుపతి జిల్లా.

పై పిటిషనర్ దాఖలు చేసిన పై పిటిషన్ నందు మీ హాజరు నిమిత్తమై పై కేసును 06.09.2023వ తేదీన వాయిదా వేసిఉన్నారు. కావున మీరు నేరుగా కాని లేదా న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో 06.09.2023 తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ వాదనలను తెలుపుకొనవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడునని తెలియచేయడమైనది.

//By Order of Court//
సి. వెంకటరమణరెడ్డి, B.Com.,B.L.,
న్యాయవాది, పీలేరు.